### ...మోదుకు రానున్న ...అధ్యక్షుడు ...శ్రీకారం.. ...తంగా చేరికలు ...ర్యటనను ...కోర్ కమిటీ

#### ...టికోసం అమిత్‌షా వ్యూహం


...కోరందుకుంది. ఇందుకు అనుగుణంగా ...ం కూడా ప్రజాకర్షణ కలిగిన పలువురు ...సంప్రదింపులను కూడా తీవ్రం చేశారని ...మోదు సందర్భంగా కొంత మంది కీలక ...వా. కప్పి సభ్యత్వాన్ని ఇస్తారని నేతలు

#### ...రికకు సాంకేతిక అడ్డంకులు

...న మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి ... కమలం పార్టీ నేతలు పునరాలోచన ...పార్టీ మారితే ఎంఎల్ఎ పదవిని కోల్పో... తప్పించుకునేందుకు మార్గా లేమిటనే ...న్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే 6న ...పాల్‌రెడ్డి బీజేపీలో చేరుతారు.

#### ...రాష్ట్ర నేతల భేటీ

...పలువురు బీజేపీ నేతలు అమిత్‌షాతో ...ర్యారు. రాష్ట్రంలో పార్టీకి పెరుగుతున్న ... చేరికలపై వివరించారు. జూలై 6 న ... పార్టీ సభ్యత్వాన్ని ప్రారంభిం చను ...చేయాలని నిర్ణయించారు. పార్టీ జాతీయ ...ు జేపీ నడ్డా, ప్రధాన కార్యదర్శి పి. ...త్రి జి. కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి బండారు ...ర్యవర్గ సభ్యులు నల్లు ఇంద్రసేనారెడ్డి, ...రులు ఈ భేటీలో పాల్గొన్నారు.



అధికారులతో సమావేశమైన హరీష్‌రావు


# త్వరలో చింతమడకకు కేసీఆర్

**• పర్యటన ఏర్పాట్లపై హరీష్ సమీక్ష**

**సిద్దిపేట అర్బన్, ప్రభన్యూస్:** సిద్దిపేట నియోజక వర్గం లోని రూరల్ మండలం చింతమడక గ్రామంలో వచ్చే వారం రోజుల్లో సీఎం కేసీఆర్ పర్యటన ఉన్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డితో, పలు శాఖ అధికారులతో గ్రామ అభివృద్ధి, పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ స్వగ్రామానికి చాలా రోజుల తరువాత వస్తున్నారని, ఈ సందర్భంగా ఏర్పాట్లు ఘనంగా ఉండాలన్నారు. సీఎం కేసీఆర్ గ్రామ సమస్యలపై అధికారులతో, గ్రామస్తులతో సమీక్షిస్తారన్నారు. గ్రామస్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారని గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయాన్ని సందర్శిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో భూమిలేని నిరుపేదలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో అభివృద్ధిపై గ్రామ అవసరాలపై రెండు రోజుల్లో నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం, ఇతరత్రా వసతులపై పలు శాఖ అధికారులకు సూచనలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చింతమడక గ్రామంలో ఉన్న చెరువులు, కుంటలు, కాలువల అనుసంధానం చేసే మ్యాప్‌ను సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సీఎం కేసీఆర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసే దిశగా అధికారులు సమాయత్తం కావాలని చెప్పారు.

# ...రవింద్‌లకు ...త్మీయ సత్కారం

**...సను తూర్పారబట్టిన ఎంపీ అరవింద్**




...వాదును మూటగట్టుకున్నారు. ఆచితూచి వ్యవహరించే డి. శ్రీనివాస్ ఎన్ని విమర్శలు వచ్చినా నోరుజారకుండా తనపని తాను చేసుకుపోతున్నారు. ఈ క్రమంలో ఆయన చిన్నకుమారుడు ధర్మపురి అర్వింద్ బీజేపీలో చేరారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ మూడేళ్లుగా శ్రమించి ముఖ్యమంత్రి కూతురు కవితపైనే విజయం సాధించారు. జాతీయ స్థాయిలో నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో భారీగా రైతులు నామినేషన్లు వేయడం ఒక ఎత్తయితే, అర్వింద్ బీజేపీ నేత రాంమాధవ్ సూచనలకు అనుగుణంగా జిల్లాలో బలమైన సమీకరణలు చేపట్టారు. తండ్రి టీఆర్ఎస్‌లో, తనయుడు బీజేపీలో కొనసాగడంపై విపక్షాలు దుమ్మెత్తిపోసినా ఈ ఇద్దరూ చలించలేదు. ఎవరి భావాలకు అనుగుణంగా వారు స్వనిర్ణయాలు తీసుకోవచ్చని, ఇది ప్రజాస్వామ్య దేశమని చెప్పుకొచ్చారు. టీఆర్ఎస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడిగా తండ్రి డి. శ్రీనివాస్ కొనసాగుతున్నప్పటికి ఆ పార్టీపై వాడి అయిన విమర్శనాస్త్రాలు సంధించారు. ఒకానొక దశలో అర్వింద్ చేస్తున్న విమర్శలు డి. శ్రీనివాస్‌ను టీఆర్ఎస్‌కు మరింత దూరం చేశాయి. అర్వింద్‌ను వారించడానికి డి. శ్రీనివాస్ ఎటువంటి ప్రయత్నం చేయలేదన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే తాజాగా నిజామాబాద్‌లో మున్నూరు కాపులు నిర్వహించిన అన్నదాత ఆత్మీయ అభినంద సభ తండ్రీ తనయుల భావాలను పంచుకునేందుకు వేదికగా మారింది. ఈ సభలో అర్వింద్ టీఆర్ఎస్‌నే పూర్తిస్థాయిలో దుయ్యబట్టారు. ముఖ్యంగా ఓటమి చెందిన కవితపై విమర్శలు గుప్పించారు. బీజేపీ చేపట్టిన పథకాలను వెల్లడిస్తూ తెలంగాణలో ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఎండగట్టారు. డి. శ్రీనివాస్ తన ప్రసంగంలో ఎక్కడా బీజేపీని విమర్శించిన దాఖలాలు కనిపించడలేదు. రాష్ట్రంలో, పార్టీలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా తానేమీ మాట్లాడలేనని చెప్పుకొచ్చారు. అర్వింద్ తన ప్రసంగంలో తన గెలుపు కోసం తండ్రి ద్వారా నేర్చుకున్న అనుభవాలు, ఆయన నాయకులతో చర్చించే తీరు తనకు ఉపయోగపడ్డాయని పరోక్షంగా చెప్పుకొచ్చారు.


**RAIN INDUSTRIES LIMITED**

REGD.OFF: "Rain Center", 34, Srinagar Colony, Hyderabad-500 073. Telangana State, India.
Ph.No. : 040-40401234, Fax : 040-40401214
Email:secretarial@rain-industries.com; website:www.rain-industries.com
CIN: L26942TG1974PLC001693

**ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా జూన్ 30, 2019తో ముగిసిన రెండవ త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్, కన్సాలిడేటెడ్ మరియు సెగ్మెంట్) ఇతర విషయాలతోపాటు ఆమోదించుటకు కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు సమావేశం మంగళవారం ఆగస్టు 13, 2019న కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం వద్ద జరగనున్నది.

తదుపరి తెలియజేయునది ఏమనగా జూలై 1, 2019 నుండి ఆగస్టు 16, 2019 (రెండు రోజులతో సహా) వరకు కాలంలో కంపెనీ యొక్క వాటాలతో లావాదేవీ జరుపుటకు ట్రేడింగ్ విండో మూసివుంచబడును. తదనుగుణంగా పైన తెలిపిన విధంగా కంపెనీ వాటాలతో ట్రేడింగ్ విండో మూసి ఉన్న కాలంలో కంపెనీ యొక్క వాటాలతో కంపెనీ డైరెక్టర్లు మరియు ఉద్యోగులు లావాదేవీలు జరుపకూడదని సలహా ఇవ్వడమైనది.

for RAIN INDUSTRIES LTD
S.Venkat Ramana Reddy
Company Secretary
Place: Hyderabad
Date : June 29, 2019

